మనం
కడప | అన్నమయ్య





# శ్రీ సీతారాముల కళ్యాణానికి ఈనెల 30నాటికి ఏర్పాట్లు పూర్తి చేయాలి

**ఏర్పాట్లపై సమగ్ర తనిఖీలు నిర్వహించిన జేఈఓ వి. వీరబ్రహ్మం**

ఒంటిమిట్ట మార్చి 23(మనం న్యూస్) ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా ఏప్రిల్ 1న నిర్వహించనున్న శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవానికి సంబంధించిన అన్ని ఏర్పాట్లను మార్చి 30 నాటికి పూర్తి చేయాలని టీటీడీ జేఈఓ వి. వీరబ్రహ్మం అధికారులను ఆదేశించారు. సోమవారం జేఈఓ అధికారులతో కలిసి ఆలయ పరిసర ప్రాంతాలు, కళ్యాణ వేదిక వద్ద విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ నాలుగు మాడ వీధులు, క్యూలైన్లు, యాగశాల, పోటు, సాంస్కృతిక వేదికలను పరిశీలించి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. వేసవి ఉష్ణోగ్రతలను దృష్టిలో ఉంచుకుని ఆలయ ప్రాంగణంలో జర్మన్ షెడ్లు ఏర్పాటు చేయడం, తాగునీటి సదుపాయాలను విస్తరించడం, భక్తులకు చల్లని వాతావరణం కల్పించే ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. భక్తులను ఆకట్టుకునేలా లేజర్ లైటింగ్, ఎల్ఈడి తోరణాలు ఏర్పాటు చేసి ఉత్సవాలకు ఆధ్యాత్మిక శోభను పెంచాలని, ఆలయంలో ప్రత్యేక పుష్పాలంకరణలు చేపట్టి దర్శనానికి వచ్చే భక్తులకు ఆహ్లాదకర వాతావరణం కల్పించాలని సూచించారు. అనంతరం అన్నప్రసాద భవనాన్ని పరిశీలించిన జేఈఓ, భక్తులకు అందిస్తున్న అన్నప్రసాదాల నాణ్యతపై సంతృప్తి వ్యక్తం చేశారు. భక్తులతో నేరుగా మాట్లాడి వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. కళ్యాణ వేదిక వద్ద జరుగుతున్న అభివృద్ధి పనులు, ప్రసాద పంపిణీ కేంద్రాలు, క్యూలైన్లు, గ్యాలరీలు, ప్రవేశ--నిష్క్రమణ మార్గాలను పరిశీలించి పలు సూచనలు చేశారు. పారిశుద్ధ్యానికి ప్రాధాన్యం ఇస్తూ అవసరమైనన్ని మరుగుదొడ్లు ఏర్పాటు చేయడం, అదనపు సిబ్బందిని నియమించాలని ఆదేశించారు. శ్రీ సీతారాముల కళ్యాణాన్ని ప్రతిబింబించేలా భక్తి సంగీత కార్యక్రమాలు నిర్వహించాలని చెప్పారు. కళ్యాణ వేదికపై తెలుగుదనం ఉట్టిపడేలా పుష్పాలంకరణలు చేయాలన్నారు. ఆలయం, క్యూలైన్లు, అన్నప్రసాద వితరణ కేంద్రాలు, గ్యాలరీలలో భక్తులకు సేవలు అందించేందుకు తగినంత మంది శ్రీవారి సేవకులను ఏర్పాటు చేయాలని సిపిఆర్ఓ డా. టి. రవికి సూచించారు. శ్రీరామనవమి పర్వదినాన ప్రతి భక్తునికి వడపప్పు, పానకం పంపిణీ చేయాలని అన్నప్రసాదం ప్రత్యేక అధికారి శ్రీ శాస్త్రిని ఆదేశించారు. తరువాత ఒంటిమిట్టలోని టీటీడీ విశ్రాంతి భవనంలో అన్ని విభాగాల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి, బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై సమగ్రంగా చర్చించి తగిన సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఇ శ్రీ మనోహరం, ఎస్.ఇ (ఎలక్ట్రికల్) శ్రీ వెంకటేశ్వర్లు, డిప్యూటీ ఈవో శ్రీమతి ప్రశాంతి, సీఎంవో డా. కుసుమకుమారి, వీజీఓ శ్రీ గిరిధర్, అదనపు ఆరోగ్యశాఖ అధికారి డా. సునీల్ తదితరులు పాల్గొన్నారు.





# 1,2,3 వార్డులో సీతారాముల కల్యాణోత్సవం

**పాల్గొన్న రాజంపేట జనసేన ఇంచార్జ్ యల్లటూరు శ్రీనివాసరాజు**

సిద్ధవటం,మార్చి 23 (మనం న్యూస్) : మండలంలోని కొత్త మాధవరం123 వార్డులో వెలసిన శ్రీ భద్రావతి భావనారాయణ, శ్రీ సీతారాముల సంయుక్త దేవాలయంలో శ్రీ కోదండ రామస్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవంలో భాగంగా సోమవారం నిర్వహించిన శ్రీ సీతారాముల కళ్యాణోత్సవం భక్తిశ్రద్ధల నడుమ వైభవంగా జరిగింది.ఆలయం వద్ద ఉదయం నుంచే భక్తులు భారీగా తరలివచ్చి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.వేదపండితుల మంత్రోచ్చారణల మధ్య శ్రీరాముడు--సీతాదేవి వారి దివ్య కల్యాణం సంప్రదాయబద్ధంగా నిర్వహించారు. కల్యాణోత్సవ వేడుకలు ఆలయ ప్రాంగణాన్ని ఆధ్యాత్మిక వాతావరణంతో నింపాయి. భక్తులు హారతులు, మంగళవాయిద్యాల మధ్య స్వామివారిని దర్శించుకుని ఆశీర్వాదాలు పొందారు. పద్మశాలీలకు చెందిన బోడగల కుటుంబం ఆహ్వానం మేరకు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాజంపేట పార్లమెంటు జనసేన ఇంచార్జ్ యల్లటూరు శ్రీనివాసరాజు హాజరై స్వామివారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి కళ్యాణోత్సవంలో పాల్గొన్నారు. ఆలయ ప్రతినిధులు ఆలయ మర్యాదలతో వారిని శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో భాగంగా అన్నదానం నిర్వహించగా, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీనివాసరాజు మాట్లాడుతూ సీతారాముల కళ్యాణోత్సవం వంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజంలో ఐక్యత, శాంతి, సాంప్రదాయాల పరిరక్షణకు దోహదపడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఒంటిమిట్ట మండల టిడిపి సీనియర్ నాయకులు మాజీ రాష్ట్ర డైరెక్టర్ కొమరా వెంకట నరసయ్య, ఒంటిమిట్ట మండల టిడిపి సీనియర్ నాయకులు మామిళ్ల ఈశ్వరయ్య, ఒంటిమిట్ట మండల సింగల్ విండో మాజీ అధ్యక్షులు నంది మండలం శ్రీనివాసరాజు, టిడిపి రాష్ట్ర డాక్టర్ సెల్ కార్యదర్శి డాక్టర్ గాధ, శివకుమార్, మాధవరం నాయకులు చింత గింజల సుబ్రహ్మణ్యం,బోడగల చంద్రబాబు, సూర్య బాబు, బోడగల రామ్మోహన్, మాజీ జెడ్పిటిసి బోడగల అనంతరామయ్య, బోడగల హరి తదితరులు పాల్గొన్నారు.

# ఇద్దరు దొంగలు అరెస్టు

**230 గ్రాముల బంగారు ఆభరణాలు స్వాధీనం**




రాజంపేట. మార్చి23(మనం న్యూస్ ): రాజంపేట మండలంలో ఫిబ్రవరి 6వ తేదీన జరిగిన దొంగతనం కేసును పోలీసులు ఛేదించారు. ఇద్దరు దొంగలను అరెస్టు చేసి వారి వద్ద నుంచి విలువైన బంగారం ఆభరణాలు స్వాధీనం చేసుకున్నారు. ఏయస్పీ రామ్నాధ్ హెగ్డే మీడియా సమావేశంలో తెలిపిన వివరాల ప్రకారం ఫిబ్రవరి 6 వ తేదీన రాజంపేట మండలం ఎర్రబెల్లి గ్రామంలో పిండిబోయిన మధు తన ఇంటికి తాళం వేసి తిరుమల కు వెళ్లగా అదే అవకాశంగా భావించిన తమిళనాడుకు చెందిన ఇద్దరు దొంగలు ఇంటి తాళం పగులగొట్టి లోపలికి ప్రవేశించారు.ఇంట్లో ఉన్న విలువైన బంగారు ఆభరణాలను దొంగిలించి పరారయ్యారు. కేసు నమోదు చేసిన మన్నూరు పోలీసులు దర్యాప్తు చేపట్టి, నిందితులైన మా భాష మరియు సాయి కుమార్‌లను అరెస్ట్ చేశారు.వారి వద్ద నుండి సుమారు 230 గ్రాముల బంగారు ఆభరణాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. నిందితులపై గతంలో కూడా వివిధ ప్రాంతాల్లో పలు దొంగతనం కేసులు నమోదై ఉన్నట్లు పోలీసులు తెలిపారు.

## రేపు మండల సర్వసభ్య సమావేశం

ముద్దనూరు,మార్చి,23,(మనం న్యూస్):మేజర్ గ్రామపంచాయతీ పరిధిలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయ భవనంలో బుధవారం మండల అభివృద్ధి అధికారి, మండల ఎంపీపీ, ప్రజా నాయకుల సమక్షంలో గ్రామాల అభివృద్ధిపై నిర్వహించే సాధారణ మండల సర్వసభ్య సమావేశానికి మండల అధికారులు తమ శాఖ పరిధిలోని ప్రగతి నివేదికలతో హాజరుకావాలని సోమవారం ఎంపీడీవో రాధాకృష్ణ వేణి ప్రకటనల కోరారు. ఈ సమావేశానికి గ్రామ సర్పంచులు పాల్గొని తమ గ్రామ పంచాయతీ పరిధిలోని సమస్యలపై తెలియజేయాలన్నారు.

# ఒంటిమిట్ట శ్రీ కోదండ రాముని బ్రహ్మోత్సవాలకు డిఐజి, ఎస్పిలకు ఆహ్వానం

ఒంటిమిట్ట మార్చి 23(మనం న్యూస్) : ఒంటిమిట్ట బ్రహ్మోత్సవాలకు కర్నూలు రేంజ్ డి.ఐ.జి కి డా. కోయ ప్రవీణ్‌ని సోమవారం కర్నూలు లోని క్యాంపు కార్యాలయంలో కడప జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్‌ని కడప నగరంలోని జిల్లా పోలీస్ కార్యాలయంలో శ్రీరామనవమి ఒంటిమిట్ట బ్రహ్మోత్సవాలకు తప్పక రావాలని ఆలయ ప్రధాన అర్చకులు వీణ రాఘవాచార్యులు ఒంటిమిట్ట పోలీస్ సిబ్బంది కలిసి ఆహ్వానించారు. ఈనెల 27 నుండి ఏప్రిల్ 5వ తేదీ వరకు అంగరంగ వైభవంగా జరగనున్నాయి.ఈ కార్యక్రమంలో ఒంటిమిట్ట సి.ఐ నరసింహా రాజు, సిబ్బంది పాల్గొన్నారు.





# అక్కంపల్లి తాగునీటి సమస్యపై జగన్మోహన్‌రాజు తక్షణ స్పందన

సుండుపల్లి మనం న్యూస్ మార్చి 23: టి సుండుపల్లి: టి. సుండుపల్లి మండలం అక్కంపల్లి గ్రామంలో రాజంపేట నియోజకవర్గ తెలుగుదేశంపార్టీ ఇన్‌ఛార్జ్ చమర్తి జగన్మోహన్‌రాజు సోమవారం పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు తమ గ్రామంలో ఎదుర్కొంటున్న తీవ్రమైన తాగునీటి సమస్యను ఆయన దృష్టికి తీసుకు వచ్చారు. ప్రజల ఇబ్బందులను ప్రత్యక్షంగా చూసిన ఆయన వెంటనే స్పందించి, అక్కడికక్కడే సంబంధిత అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడారు. గ్రామంలో నెలకొన్న తాగునీటి ఎద్దడిని తక్షణమే పరిష్కరించాలని, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. జగన్మోహన్ రాజు గారి చొరవతో సమస్య పరిష్కారానికి హామీ లభించడంతో అక్కంపల్లి ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ పర్యటనలో పలువురు



తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# లాభసాటి వ్యవసాయాన్ని ప్రోత్సహించడమే అధికారుల లక్ష్యం



ముద్దనూరు, మార్చి, 23, (మనం న్యూస్): వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చడమే మండల వ్యవసాయ అధికారుల లక్ష్యమని రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన రైతన్న మీకోసం కార్యక్రమంలో భాగంగా సోమవారం మండలంలోని నల్లబల్లె, ఉప్పలూరు, కొలవలి గ్రామాలలో మండల అదనపు వ్యవసాయ సంచాలకులు రామ్మోహన్ రెడ్డి, ఎం ఏ ఓ వెంకటకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో రైతన్న మీకోసం కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. వ్యవసాయంలో పంచ సూత్రాలు అయిన నీటి భద్రత, డిమాండు ఆధారిత పంటలు, ఫుడ్ ప్రాసెసింగ్, అగ్రి టెక్,వ్యవసాయ రంగంలో ప్రభుత్వం మద్దతు వంటి తదితర అంశాలపై అవగాహన కల్పించారు. రైతులతో కలిసి రైతన్న మీకోసం కరపత్రాలను, యూరియా వాడకం పై గోడ పత్రాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రైతు సేవా కేంద్ర సిబ్బంది రెడ్డి భాష,చంద్రిక, ప్రశాంత్ కుమార్,లక్ష్మీ సింధూ, రైతులు పంగా వేణు గోపాల్ యాదవ్ ,చంద్ర శేఖర్ రెడ్డి,బాల మునయ్య తదితరులు పాల్గొన్నారు.



## ఫిర్యాదులను నిర్ణీత గడువులోగా పరిష్కరించాలి

### జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్

కడప మార్చి 23(మనంన్యూస్): వై.ఎస్.ఆర్ కడప జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్.పి బాధ్యతలు చేపట్టిన అనంతరం "ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక" కార్యక్రమంలో జిల్లా ఎస్.పి షెల్కే నచికేత్ విశ్వనాథ్ పాల్గొని, జిల్లా నలుమూలల నుండి వచ్చిన ప్రజల నుండి వివిధ సమస్యలపై అర్జీలు స్వీకరించారు. ఫిర్యాదు దారులతో ముఖాముఖి మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు. మొత్తం 92 ఫిర్యాదులు వచ్చాయి. ఈ సందర్భంగా ఎస్పీ , ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించి, వాటిని పరిశీలించి సంబంధిత పోలీస్ అధికారులతో ప్రత్యక్షంగా ఫోన్‌లో మాట్లాడారు. చట్టపరమైన పరిమితులలో నిర్ణీత గడువులోపు వాటిని పరిష్కరించాలంటూ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. బాధితులకు న్యాయం అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన వృద్ధులు, దివ్యాంగుల వద్దకే జిల్లా ఎస్పీ వెళ్లి ఫిర్యాదు లను స్వీకరించారు. చట్ట పరిధిలో న్యాయం చేస్తామని భరోసా ఇచ్చారు. పోలీస్ శాఖ ద్వారా పరిష్కారం అయ్యే ప్రతి ఫిర్యాదును ప్రజలు స్వేచ్ఛగా మా దృష్టికి తీసుకురావాలని కోరుతున్నాం. ప్రజల నుండి అందిన సదరు ఫిర్యాదులను నిర్ణీత సమయంలో చట్ట పరిధిలో పరిష్కరిస్తాం. ఈ కార్యక్రమంలో వివిధ సమస్యలపై ప్రజలు తమ వినతులను విన్నవించుకున్నారు. వాటిపై సంబంధిత పోలీస్ అధికారులతో జిల్లా ఎస్.పి నేరుగా మాట్లాడి సమస్యను చట్టపరిధిలో పరిష్కరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ (అడ్మిన్ ) కె. ప్రకాష్ బాబు , మహిళా పి.ఎస్ డి.ఎస్.పి బాలస్వామి రెడ్డి పాల్గొన్నారు.

## నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు



సిద్ధవటం, మార్చి 23(మనం న్యూస్): బద్వేల్, కడప ప్రధాన రహదారి ఫారెస్ట్ తనిఖీ కేంద్రం వద్ద సోమవారం సాయంత్రం ఎస్సై హారిక విస్తృతంగా వాహనాలు తనిఖీ చేపట్టారు మండల కేంద్రమైన సిద్ధవటం గ్రామ శివారులోని ఫారెస్ట్ తనిఖీ కేంద్రం వద్ద మండల ఎస్సై హారిక వాహనాల తనిఖీ చేపట్టారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్ లైసెన్స్ తప్పనిసరిగా ఉండాలని సరైన పత్రాలు లేని 10 ద్విచక్ర వాహనదారులకు ఒక్కో వాహనానికి 185, చొప్పున అపరాధ రుసుము విధించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ సుబ్బరామచంద్ర పోలీసులు పాల్గొన్నారు.

## కారు, ద్విచక్ర వాహనదారులను ఢీకొన్న ఘటనపై కేసు నమోదు

ముద్దనూరు,మార్చి,23, (మనం న్యూస్): కడప – తాడిపత్రి ప్రధాన జాతీయ రహదారి మండల పరిధిలోని కొత్తపల్లె గ్రామ సమీపంలో ఈనెల 14వ తేదీన బద్వేల్ మండలం నుంచి తొండూరు మండలానికి కుటుంబ సభ్యుల ఇంటికి వెళుతుండగా తండ్రి కొడుకులను వెనుక వైపు వస్తున్న కారు అతివేగంగా వచ్చి ద్విచక్ర వాహనం వెనుక వైపు ఢీకొనగా తండ్రి మద్దిలేటి కొడుకు లక్ష్మీనరసింహ, రహదారిపై కిందపడి గాయాలవడంతో స్థానికులు 108 వాహనంలో ప్రొద్దుటూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించి చికిత్స అనంతరం సోమవారం స్థానిక పోలీస్ స్టేషన్ లో కొడుకు లక్ష్మీనరసింహ ఫిర్యాదు మేరకు ఎస్.ఐ. మధుసూదన్ రెడ్డి ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

## ఉపాధి పనులను తనిఖీ: ఏపీవో

ముద్దనూరు, మార్చి ,23, (మనం న్యూస్): మండల పరిధిలోని వేల్పుచర్ల, చిన్నదుద్యాల గ్రామలలో సోమవారం ఉపాధి కూలీలు చేపట్టిన పూడికతీత పనులను ఏపీ ఓ గంగయ్య పరిశీలించి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఉపాధి హామీ పథకంలో చేపట్టిన మార్పులను కూలీలకు వివరించారు. మార్పులకు అనుగుణంగా కూలీలు అవగాహన పెంచుకొని ముఖా ఆధారిత హాజరు, ఈ కేవైసీ వంటి పలు విషయాలపై అవగాహన కల్పించారు. ఉపాధి హామీ పనులలో ఎటువంటి అవకతవకలు జరగకుండా ఈ మార్పులను చేపట్టినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధి సిబ్బంది, కూలీలు పాల్గొన్నారు.









## భాస్కర్‌రాజు మృతి తీరని లోటు నివాళులర్పించిన చమర్తి జగన్మోహన్‌రాజు

సుండుపల్లి మనం న్యూస్ మార్చి 23: టి. సుండుపల్లి: టి. సుండుపల్లి మండలం, పెద్దినేని కాలువ గ్రామ పంచాయతీ పరిధిలోని రాచపల్లికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు భాస్కర్‌రాజు నిన్న స్వర్గస్తులయ్యారు ఈవిషయం తెలుసుకున్న నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ చమర్తి జగన్మోహన్ రాజు ఈరోజు రాచపల్లిని సందర్శించి, భాస్కర్ రాజు భౌతికకాయానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం, మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. భాస్కర్‌రాజు ఆత్మకు శాంతి చేకూరాలని, ఈ కష్టసమయంలో వారి కుటుంబానికి దేవుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలని ఆయన ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని భాస్కర్ రాజుకి నివాళులు అర్పించారు.

## అర్జీదారులు సంతృప్తి చెందేలా నాణ్యమైన పరిష్కారం చూపండి


### జిల్లా జాయింట్ కలెక్టర్ డాక్టర్ నిధి మీనా


వై ఎస్ ఆర్ కడప,మార్చి 23( మనం న్యూస్ ): ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం ద్వారా అందిన అర్జీలకు అధికారులు వారు సంతృప్తి చెందేలా నాణ్యమైన పరిష్కారం చూపాలని జిల్లా జాయింట్ కలెక్టర్ డాక్టర్ నిధి మీనా పేర్కొన్నారు.సోమవారం కలెక్టరేట్ లోని సభాభవన్ సమావేశపు మందిరం నందు ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా అర్జీలను స్వీకరించారు . ఈ కార్యక్రమానికి వివిధ శాఖల జిల్లా అధికారులు హాజరై ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భం గా జిల్లా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ...అర్జీదారులు వారి సమస్యల పరిష్కారం నిమిత్తం ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం లో అర్జీలు సమర్పించడం జరుగుతుందని వారికి నాణ్యమైన,సంతృప్తి స్థాయి లో పరిష్కారం చూపే విషయంలో అధికారులు శ్రద్ధ పెట్టి పని చేయాలన్నారు.




ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి అధిక ప్రాధాన్యతను ఇచ్చి నిర్వహిస్తోందని,ఇందుకు అనుగుణంగా అధికారులు పనిచేయాలన్నారు. అర్జీదారుడు సంతృప్తి చెందేలా నిర్ణీత గడువులోపు తప్పనిసరిగా పరిష్కరించాలన్నారు. ఎండార్స్ మెంట్ ఇచ్చిన అర్జీలకు జిల్లా అధికారులు ఖచ్చితంగా పరిశీలించాలన్నారు.జిల్లా అధికారులు వారికి అందిన అర్జీల పరిష్కారానికి సమయం కేటాయించి సమీక్షా చేయాలన్నారు. అనంతరం అర్జీదారుల నుండి వారు అర్జీలను స్వీకరించారు. పెద్దనపాడు, ఎర్రగుంట్ల మండలానికి చెందిన గంజికుంట వెంకటేష్ తమ భూమికి సంబంధించిన నష్టపరిహారం చెల్లించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. ప్రొద్దుటూరు మండలానికి చెందిన కృష్ణమూర్తి తమ ఇంటి పక్కన ఉన్నవారు మురుగు నీరు పోకుండా అడ్డుకట్ట వేసిన సమస్యను పరిష్కరించాలని అర్జీ సమర్పించారు. కడప జిల్లాకు చెందిన కె. అంజలి తమ కూతురికి గురుకుల పాఠ శాలలో సీటు కల్పించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ ఓబులమ్మ,కో- ఆపరేటివ్ శాఖ అధికారి వెంకటసుబ్బయ్య,వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## భగత్‌సింగ్ స్ఫూర్తితో సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా పోరాడుదాం




రాజంపేట మనం న్యూస్ మార్చి 23: జాతీయ ఉద్యమ నాయకులు కామ్రేడ్ భగత్ సింగ్, రాజగురు, సుఖదేవ్ ల 95వ వర్ధంతి సభ రాజంపేట పట్టణంలోనే గీతాంజలి డిగ్రీ కళాశాలలో ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం( పి డి ఎస్ యు) ఆధ్వర్యంలో భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం(రాణూఖ ) జిల్లా అధ్యక్షులు నేతి నాగేశ్వర మాట్లాడుతూ రవి అస్తమించని బ్రిటిష్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా దేశ ప్రజల స్వేచ్ఛ, స్వతంత్రం కోసం ఎంతోమంది విద్యార్థులు, యువకులు తమ ప్రాణాలను తృణప్రాయంగా అర్పించారు. వారిలో అగ్ర గన్యులు కామ్రేడ్స్ భగత్ సింగ్, రాజగురు, సుఖదేవ్ లు అని కొనియాడారు. సామ్రాజ్యవాదుల ఆదిపత్యం పీకి పారేయాలి అంటే భారతదేశంలో ఒకే ఒక ఆయుధం అది శ్రామిక వర్గ విప్లవమని భగత్ సింగ్ వందేళ్ళ క్రితమే చెప్పాడు. 1931 మార్చి 23న బ్రిటిష్ సామ్రాజ్యవాదులు వీరు ముగ్గురుని క్రూరంగా ఉరి తీసారు. మాతృదేశ విముక్తి కోసం ఎన్ని సారులు అయినా ఉరితాలను పూలమాలుగా స్వీకరిస్తానని కామ్రేడ్ భగత్ సింగ్ ధైర్యంగా ప్రకటించాడని పిడియస్ యూ జిల్లా అధ్యక్షుడు నేతి నాగేశ్వర తెలిపారు. సామ్రాజ్యవాద వ్యతిరేకత నిజమైన దేశభక్తి అని ఆనాడు భగత్ సింగ్ నినదించాడు. ఆనాడు బ్రిటిష్ సామ్రాజ్యవాదులు దేశాన్ని దోచుకుంటే నేడు అమెరికా సామ్రాజ్యవాదం భారత్ తో సహా ప్రపంచ దేశాల్ని దోచుకుంటుంది. భగత్ సింగ్ ఆశయాలను కొనసాగించడం అంటే భగత్ సింగ్ కలల కన్నా నూతన సమాజ నిర్మాణంలో భాగస్వామ్యం అవ్వడమే. చమురు సంపద దురాక్రమణకై ఇరాన్ పై అమెరికా ఇజ్రాయిల్ దాడులను ఖండిస్తూ, వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్ కబంధహస్తాలకు తాకట్టు పెట్టే అమెరికా భారత్ వాణిజ్య ఒప్పందాల్లో నిరసిస్తూ సమరశీల ఉద్యమాలు భగత్ సింగ్ స్ఫూర్తితో నిర్మించాలని అన్నారు. రాజంపేట గీతాంజలి విద్యాసంస్థల అధినేత ఎస్వి రమణ మరియు కళాశాల ప్రిన్సిపాల్ సంభవు చలపతి మాట్లాడుతూ భగత్ సింగ్ 23 సంవత్సరాల వయస్సులోనే ప్రపంచాన్ని కదిలించాడని అతనికి పెద్ద పదవి లేదు, అధికారము లేదు, సంపద లేదు. కానీ ఒక ఆలోచన ఉంది -- "దేశం కోసం జీవించాలి, అవసరమైతే మరణించాలి." నేటి యువతలో కూడా అదే శక్తి ఉంది కానీ ఆ శక్తి సరైన దిశలో ఉపయోగించాలి అని వారు విద్యార్థులకు తెలియజేశారు సోషల్ మీడియా లో వాదనలు చేయడం కంటే, సమాజంలో మార్పు తీసుకురావడం ముఖ్యమైంది. చదువుకున్న యువత ప్రజా సమస్యలపై ముందుకు రావాలి. గ్రామంలో సమస్య ఉంటే యువకులు మాట్లాడాలి. పేదవాడికి న్యాయం జరగకపోతే యువత నిలబడాలి తెలిపారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్ యూ జిల్లా నాయకులు నితిన్ కుమార్, దీపిక అన్నపూర్ణ పుష్పాంజలి వర్షిత సాగర్ చైతన్య శివ పృథ్వి హేమంత్ సాయి మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఒంటిమిట్ట బ్రహ్మోత్సవాల భద్రతా ఏర్పాట్లపై జిల్లా ఎస్పీ అధికారులకు దిశా నిర్దేశం


కడప మార్చి 23(మనం న్యూస్):ఈ నెల 26 నుండి ప్రారంభం కానున్న ఒంటిమిట్ట శ్రీ కోదండరాములవారి బ్రహ్మోత్సవాల నేపథ్యంలో చేపట్టాల్సిన భద్రతా ఏర్పాట్లపై జిల్లా ఎస్.పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించి పోలీస్ అధికారులకు దిశా నిర్దేశం చేశారు. కోదండ రామాలయం, హెలిప్యాడ్, పార్కింగ్ ప్రదేశాలు, కల్యాణ వేదిక పరిసరాల వద్ద చేపట్టాల్సిన భద్రతా చర్యలపై రాజంపేట ఏ.ఎస్.పీ రామనాథ్ హెగ్డే కు పలు సూచనలు చేశారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ట్రాఫిక్ కు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సాఫీగా వాహనాలు వెళ్లేలా ప్రణాళికా బద్ధంగా చర్యలు






తీసుకోవాలని సూచించారు. పలువురు వి.ఐ.పీ లు, వి.వి.ఐ.పి.లు ఉత్సవాలకు హాజరు కానున్న నేపథ్యంలో తగిన బందోబస్తు ఏర్పాట్లు చేయాలని జిల్లా ఎస్.పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఆదేశించారు. సమీక్షా సమావేశంలో అడిషనల్ ఎస్పీ (అడ్మిన్ ) కె. ప్రకాష్ బాబు , అడిషనల్ ఎస్పీ (ఎ.ఆర్) బి. రమణయ్య, రాజంపేట ఏ.ఎస్.పీ రామనాథ్ హెగ్డే, స్పెషల్ బ్రాంచ్ డి.ఎస్.పీ ఎన్.సుధాకర్, ఒంటిమిట్ట సి.ఐ నరసింహా రాజు తదితర పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

# ప్రొద్దుటూరు మున్సిపల్ పీఠంపై భూమిరెడ్డి సూర్యప్రతాప్‌రెడ్డి



## రాజకీయ చతుర్వేది వ్యూహంలో యువ కిరీటానికి బ్రహ్మరథం..
## ప్రత్యర్థుల గుండెల్లో గుబులు పుట్టిస్తున్న నవ శకం..!

ప్రొద్దుటూరు మార్చి 23 మనం న్యూస్ రాజకీయ రణక్షేత్రంలో అజేయశక్తిగా, రాయలసీమ ముఖచిత్రాన్ని తన కనుసైగలతో శాసించగల ధీశాలి..రాజకీయ భీష్ముడు, నంద్యాల వరదరాజులరెడ్డి తన అమ్ములపొదిలోని అత్యంత శక్తివంతమైన అస్త్రాన్ని ప్రయోగించారు. మున్సిపల్ పాలకమండలి గడువు ముగిసి, చట్టం తన పని తాను చేసుకుపోతున్న తరుణంలో.. ప్రొద్దుటూరు పురపాలక రథసారథిగా భూమిరెడ్డి సూర్యప్రతాప్ రెడ్డి పేరు ఖరారు కావడంతో ఒక్కసారిగా రాజకీయ ప్రకంపనలు మొదలయ్యాయి. ఇది కేవలం పదవీ బాధ్యతల స్వీకారం కాదు, ప్రొద్దుటూరు భవిష్యత్తును మార్చివేసే ఒక నాయకుడి విజయఢంకా..!

**యువ నాయకుడికే పట్టం..!**

మున్సిపల్ చైర్మన్ పీఠంపై ఎవరిని కూర్చోబెట్టాలనే ఉత్కంఠకు తెర దించుతూ, ఇటీవల పెద్దాయన వరదరాజుల రెడ్డి కీలక నేతలతో అంతర్గత సమావేశం నిర్వహించారు. సీనియర్ కౌన్సిలర్లను పిలిచి, ఈ పీఠాన్ని మీలో ఎవరు కైవసం చేసుకుంటారు..?అని అడిగినప్పుడు అక్కడ ఒక అద్భుత దృశ్యం ఆవిష్కృతమైంది. ఆ పదవి కోసం ఆశపడకుండా, సదరు కౌన్సిలర్లు పెద్దాయనకు నమస్కరించి, వద్దు పెద్దాయనా.. మాకు ఈ అధికారం వద్దు. మా అందరినీ నడిపించే సత్తా, ప్రొద్దుటూరును ప్రక్షాళన చేసే శక్తి ఒక్క సూర్యప్రతాప్ రెడ్డికే ఉంది. ఆ యువ నాయకుడికే ఈ అవకాశాన్నీ ఇవ్వండి.. ఆయన నాయకత్వంలో సైనికుల్లా పనిచేస్తాం అని ముక్తకంఠంతో చెప్పారట... ఇది ఆ యువ నాయకుడిపై ఉన్న అచంచలమైన విశ్వాసానికి, ఆయన వ్యక్తిత్వానికి నిలువెత్తు నిదర్శనం.

**పెద్దాయన వ్యూహం.. సూర్యప్రతాప్ ప్రతాపం..!**

రాజకీయం అంటేనే ఎత్తుగడలు.. ఆ ఎత్తుగడలకు నిలువెత్తు రూపం వరదరాజుల రెడ్డి. ఆయన వేసే ప్రతి అడుగు ప్రత్యర్థుల రాజకీయ సమాధికి పునాది వేస్తుంది. ఇప్పుడు ఆయన తన నీడలో పెరిగిన, రాజకీయ చతురత పుణికిపుచ్చుకున్న సూర్యప్రతాప్ రెడ్డిని రంగంలోకి దించడం వెనుక భీకరమైన వ్యూహం దాగి ఉంది. సూర్య రథచక్రాల వేగంతో దూసుకువచ్చే ఈ యువ కిరీటం, పురపాలక వ్యవస్థలో పేరుకుపోయిన అవినీతి తిమింగలాలను వేటాడటం ఖాయమని స్పష్టమవుతోంది. పెద్దాయన అభయహస్తం ఉంటే.. ఎదురు నిలిచిన వాడికి పుట్టగతులు ఉండవు అన్న సత్యాన్ని విశ్లేషకులు మరోసారి నొక్కి చెబుతున్నారు.

**ప్రజల నీరాజనం.. యువత ఉత్సాహం..!**

ప్రొద్దుటూరు నియోజకవర్గ ప్రజలు, ముఖ్యంగా ఉర్రూతలూగుతున్న యువత, ఈ యువ నాయకుడి రాక కోసం హారతులు పడుతూ వేచి చూస్తున్నారు. మా పురపాలక వ్యవస్థను మార్చే మొనగాడు వస్తున్నాడు అంటూ ప్రజల మనసుల్లో ఒక కొత్త ఆశ చిగురించింది. నియోజకవర్గంలోని ప్రతి గల్లీలోనూ సూర్యప్రతాప్ రెడ్డి పట్టాభిషేకం గురించే చర్చ జరుగుతోంది. అత్యంత భీకరమైన పదజాలంతో, ప్రత్యర్థులను బెంబేలెత్తిస్తూ సాగుతున్న ఈ రాజకీయ ప్రయాణం, ప్రొద్దుటూరు చరిత్రలో ఒక సువర్ణ అధ్యాయంగా మిగిలిపోనుంది. రాజకీయ దురంధరుడు వరదరాజుల రెడ్డి మార్గదర్శకత్వంలో, సూర్యప్రతాప్ రెడ్డి మున్సిపల్ పీఠాన్ని అధిరోహించడం అంటే.. అది ప్రొద్దుటూరు అభివృద్ధికి అంకురార్పణే కాదు, ప్రత్యర్థుల పతనానికి నాంది కూడా..!

# అగ్ని ప్రమాద బాధితులకు అండగా నిలిచిన బోలాశంకర్ సేవా సమితి



రైల్వేకోడూరు, మార్చి 23, మనంన్యూస్ :తిరుపతి జిల్లా రైల్వే కోడూరు మండల పరిధిలోని స్థానిక రెడ్డివారిపల్లి గ్రామంలో వెంకటేశ్వర్లు వరలక్ష్మి అనే దంపతులు దినసరి శ్రామికులుగా జీవనోపాధి కొనసాగిస్తున్న తరుణంలో గత శనివారం ఉదయం యధావిధిగా పనులకు వెళ్లే క్షణాన వారి ఇంటిలో దేవుని దగ్గర దీపం వెలిగించి తమ నలుగురు పిల్లలను స్కూలు వద్ద వదిలేసి వెళ్లడం జరిగింది. వెళ్లిన కొద్ది నిమిషాలకే స్థానికుల ద్వారా మీ ఇల్లంతా కాలిపోతుంది మీరు రండి అని చెప్పడంతో వచ్చి చూసేసరికి ఇంటిలోని గృహోపకరణలు మరియు ఇతర సామాగ్రి అగ్నికి ఆహుతి అవ్వడంతో నలుగురు బిడ్డలతో దినసరి శ్రామికులకు జీవనం గడుపుతున్న వారికి బోలాశంకర్ సేవా సమితి రూపంలో పరమాత్ముని ఆశీస్సులతో ఆకుటుంబానికి అండ దొరికింది. విషయం తెలుసుకున్న భోళాశంకర్ సేవా సమితి అధ్యక్షులు మందల నాగేంద్ర వారి సమస్యను పలువురు దృష్టికి తీసుకువెళ్లి వారికి శనివారం, ఆదివారం నాడు నిత్యవసర సరుకులు మరియు గృహోపకరణాలకు సంబంధించి వస్తువులను సేకరించి ఇవ్వడం జరిగింది. అయితే బోలో శంకర్ సేవా సమితి తరపున సోమవారం ఉదయం మందల నాగేంద్ర తమ సభ్యులతో కలిసి 30 వేల రూపాయల విలువగల స్టీలు సామాన్లు, చీరలు, నలుగురు పిల్లలకు బట్టలు, దుప్పట్లు, నిత్యవసర సరుకులు, కుర్చీలు మరి ఇతరత్రా వస్తువులు జమ చేసి ఆర్థిక సాయం కూడా అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా మందల నాగేంద్ర మాట్లాడుతూ మా మన సేవా సమితి ఆధ్వర్యంలో ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని అందులో భాగంగానే ఈరోజు అగ్ని ప్రమాద బాధితులకు అండగా నిలిచామని ఈ కార్యక్రమానికి సహాయ సహకారాలు అందించిన వృద్ధాశ్రమం నిర్వాహ కురాలు పుష్పలత, మై ఫ్యామిలీ క్రికెట్‌టీం మహాబాల్ టీమ్, లాయర్ యోగానంద, రాము రమణ సుబ్బారెడ్డి, భాస్కర్ లు తోడ్పాటు ఇవ్వడం జరిగిందని తెలియజేస్తూ ఎవరికీ ఏ ఇబ్బంది ఉన్న, ఎవరైనా సహాయ సహకారాలు అందించాలనుకున్నవారు మన బోల శంకర్ సేవా సమితి ద్వారా అందజేయడానికి సిద్ధంగా ఉన్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రైల్వే కోడూరు సర్పంచ్ బుడిగి శివయ్య, సిహెచ్ రమేష్, ఆంజనేయులు, కొరముట్ల శేఖర్, శివయ్య, రత్తయ్య, నాగరాజు, కొప్పుల శంకరయ్య, ప్రశాంత్, సుబ్రహ్మణ్యం ,పురుషోత్తం, పవన్, విష్ణు ,సన్నీ, శివ,ప్రీతం, కుమార్ ,ప్రమోద్ మరియు సేవా సమితి సభ్యులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# మత్స్యకార సమస్యలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి

## రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి

నెల్లూరు మనంన్యూస్ : నెల్లూరు జిల్లా ; రాష్ట్రంలోని తీర ప్రాంత మత్స్యకార సమస్యలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని, శాశ్వత పరిష్కారానికై గట్టి చర్యలకు ఉపక్రమించినట్లు రాష్ట్రదేవాదాయ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి తెలిపారు. సోమవారం కలెక్టరేట్ లోని ఎస్ ఆర్ శంకరన్ హాల్లో జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల, ఎస్పీ అజితా వేజెండ్ల, శాసనమండలి సభ్యులు రాంగోపాల్ రెడ్డి, బీద రవిచంద్ర, శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, దగ్గుమాటి వెంకట కృష్ణారెడ్డి, వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి, పాశం సునీల్ కుమార్, నెలవల విజయశ్రీ తదితర నాయకులతో మంత్రి ఆనం రామనారాయణరెడ్డి మత్స్యకార సమస్యలపై సుదీర్ఘంగా సమీక్షించారు. అనంతరం మంత్రి ఆనం మీడియాతో మాట్లాడుతూ తీర ప్రాంతంలోని మత్స్యకారులకు చిరకాలంగా పోరుగు రాష్ట్రాలైన తమిళనాడు, పుదుచ్చేరిల తో సమస్యలు ఉన్నాయని, వాటికి శాశ్వత పరిష్కారం దిశగా ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. మన రాష్ట్ర మత్స్య సంపదను పొరుగు రాష్ట్రాలకు చెందిన మత్స్యకారులు హై పవర్ బోట్ల సహాయంతో దోచుకుంటున్న నేపథ్యంలో, ఇతర రాష్ట్రాలకు చెందిన బంధించిన నాలుగు బోట్లను గుర్తు తెలియని వ్యక్తులు విడుదల చేయించిన వైనం జిల్లా మత్స్యకారుల ఆవేదనకు కారణమైందన్నారు. ఈ విషయాన్ని రాష్ట్ర ప్రభుత్వం తీవ్రంగా పరిగణించి సముద్ర జలాలపై గస్తీ కోసం ప్రత్యేక టాస్క్‌ఫోర్స్ ఏర్పాటుదిశగా చర్యలు తీసుకుందన్నారు. ఈ దిశగా వివిధ శాఖల అధికారులు ఇప్పటికే ప్రయోగాత్మకంగా గస్తీ బోటు ను పరీక్షించారన్నారు. మెరైన్ పోలీస్, అటవీ, మత్స్య శాఖ, అగ్నిమాపక శాఖ లకు చెందిన అధికారులతో రెండు బొట్లు 24ఇ7 విధానంలో సముద్రంలో ఏప్రిల్ 14 వరకు గస్తీ తిరుగుతాయన్నారు. ఏప్రిల్ 15 నుండి రెండు నెలలపాటు వేట నిషేధం అమల్లోకి వస్తున్నందున, ఈలోపు మత్స్యకారుల సమస్యలకు శాశ్వత పరిష్కారం కనుగొనేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందన్నారు. అందుకనుగుణంగా ముఖ్యమంత్రి ఆదేశాలతో రాష్ట్రస్థాయి ప్రత్యేక బృందం మంగళవారం జిల్లా కు విచ్చేస్తుందన్నారు. జిల్లాలోని ప్రజా ప్రతినిధులు, అధికారులు ప్రత్యేక బృందంతో సమావేశమై చర్చించి ప్రభుత్వానికి ఆచరణాత్మక నివేదిక సమర్పిస్తుందన్నారు. జిల్లాలోని మత్స్యకారులు ఎటువంటి ఆందోళన చెందవలసిన అవసరం లేదని, కూటమి ప్రభుత్వానికి ఎల్లప్పుడూ అండగా ఉండే మత్స్యకారులకు తోడుగా ఉంటామని మంత్రి ఆనం ఉద్ఘాటించారు. మూడు రాష్ట్రాల చెందిన సమస్య అయినందున కేంద్రానికి సైతం నివేదిక అందించి శాశ్వత పరిష్కారం కొరకు తీవ్ర ప్రయత్నాలు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ వెంకటేశ్వర్లు, నాయకులు గిరిధర్ రెడ్డి, మత్స్యశాఖ జాయింట్ డైరెక్టర్ శాంతి ఇతర అధికారులు పాల్గొన్నారు.

# భగత్‌సింగ్ స్ఫూర్తితో... డ్రగ్స్, గంజాయి వ్యతిరేకంగా పోరాడుదాం..





## ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు నరసింహా సర్వేపల్లి

రాయచోటి మనం న్యూస్ మార్చి 23: రాయచోటి పట్టణంలో గాలివీడు రోడ్ సందీప్ స్కూల్ నందు సోమవారం స్వాతంత్ర సమరయోధులు విప్లవ వీర యువ కిశోరం సర్దార్ భగత్ సింగ్ 95వ వర్ధంతి నాడు నేటి యువత ఆయన స్ఫూర్తితో డ్రగ్స్, గంజాయి, సామ్రాజ్యవాదాన్నీ వ్యతిరేకించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు నరసింహా సర్వేపల్లి పిలుపునిచ్చారు. నేటి విద్యార్థులు, యువత భగత్ సింగ్ స్ఫూర్తితో డ్రగ్స్ గంజాయి వ్యతిరేకంగా పని చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఎన్సీఈఆర్టీ అమలు చేస్తున్న పాఠ్యపుస్తకాల్లో భగత్ సింగ్ అదేవిధంగా అనేకమంది స్వాతంత్ర సమరయోధుల చరిత్రను వక్రీకరించ పరిస్థితి ఉందన్నారు. 24 సంవత్సరాలకే తన ప్రాణాలను సైతం దేశాన్ని అంకితము చేసిన గొప్ప స్వతంత్ర సమరయోధుడు భగత్ సింగ్ అని అన్నారు. బ్రిటిష్ వారి నుంచి ఈ దేశానికి సంపూర్ణమైన స్వతంత్రం కావాలని పెద్ద ఎత్తున తన ప్రచారం ద్వారా ఉద్యమం నడిపిన సర్దార్ భగత్ సింగ్ అన్నారు. 24 సంవత్సరాల వయసులో క్షమాభిక్ష పెట్టుకోవాలని అడిగితే ఈ దేశం కోసం ప్రాణాలైనా అర్పిస్తాను కానీ క్షమాభిక్ష పెట్టుకొని అని చెప్పిన గొప్ప యోధుడు భగత్ సింగ్ అన్నాడు. అలాంటి వారి ఆశయం కోసం నిజమైన సోషలిజం లక్ష్యం కోసం ఎప్పుడైతే విద్యార్థులు నిరుద్యోగులు యువకులు ప్రజలు పోరాటం చేస్తారో అప్పుడే భగత్ సింగ్ లాంటి వారికి నిజమైన నివాళులు అర్పించిన వాళ్ళం అవుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో సందీప్ స్కూల్ కరస్పాండెంట్ వెంకటరామిరెడ్డి , ఎస్ఎఫ్ఐ నాయకులు, విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయ బృందం పాల్గొనడం జరిగింది.

# కడప ఆర్డీఓగా మురళీ బాధ్యతలు

కడప మార్చి 23(మనం న్యూస్) : కడప నూతన ఆర్డీవోగా ఏ.మురళీ బాధ్యతలు స్వీకరించారు. నెల్లూరు జిల్లాలో పీఏ టూ స్పెషల్ కలెక్టర్గా పనిచేసిన ఆయన్ను రాష్ట్ర ప్రభుత్వం ఆర్డీవోగా నియమించింది. పూర్వపు ఆర్డీవో జాన్ ఎర్విన్ బదిలీ కావడంతో ఈ నియామకం జరిగింది. సోమవారం ఉదయం 6.30 గంటలకు బాధ్యతలు చేపట్టిన ఏ. మురళీని కార్యాలయ అధికారులు అభినందించారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు రెవెన్యూ సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని ఆయన స్పష్టం చేశారు.

